జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 125 | ఆదివారం 28 సెప్టెంబరు – 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


# పదేళ్ల పాలకులు.. నమ్మక ద్రోహులు

## అధికారమిస్తే నిరుద్యోగులను నట్టేట ముంచారు



- పదేళ్లలో గ్రూప్-1 నిర్వహించలేని అసమర్థులు
- మేం ప్రకటిస్తే.. కడుపులో విషంతో అడ్డుకునే కుట్ర
- 40 ఏళ్లలో చేయనిది 19 నెలల్లో పూర్తిచేశాం
- గ్రూప్-1 అధికారులుగా బాధ్యతతో ఉండండి
- తెలంగాణ అంటే ఏంటో దేశానికి చూపించండి
- తల్లిదండ్రులను విస్మరిస్తే జీతంలో కోత: సీఎం
- 562 మందికి నియామక పత్రాల అందజేత
- పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి లాభాలు తెప్పించే బాధ్యత తీసుకుంటాం
- పర్యాటక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.15,279 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- తుమ్మిడిహెట్టిపై వచ్చే నెలలో మహారాష్ట్రకు సీఎం!
- ఒకట్రెండు రోజుల్లో గ్రూప్-2 తుది జాబితా!

హైదరాబాద్, సెప్టెంబరు 27 (సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ నేతలు.. ప్రజలకు నమ్మకద్రోహం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. జీవితాలను బాగు చేస్తారని ప్రజలు ఓటేస్తే.. రాష్ట్రాన్ని కొల్లగొట్టారని, కొలువులు ఇస్తారని నిరుద్యోగులు అధికారం కట్టబెడితే.. వారిని నట్టేట ముంచారని ధ్వజమెత్తారు. కొలువులన్నీ కేవలం ఒక్క కుటుంబానికే దక్కాయన్నారు. నియామకాల కోసం సాధించుకున్న రాష్ట్రంలో.. పదేళ్లలో కనీసం ఒక్క గ్రూప్–1 కూడా నిర్వహించలేని అసమర్థత కేసీఆర్ ప్రభుత్వానిదని మండిపడ్డారు. శనివారం శిల్పారామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి.. ఇటీవల గ్రూప్–1 అధికారులుగా ఎంపికైన 562 మందికి సీఎం నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రెండు పర్యాయాలు అధికారంలో ఉండి సాధించలేని విజయాన్ని తాము సాధిస్తున్నామన్న అక్కసుతో, కడుపులో విషం పెట్టుకుని ఫలితాలను అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. నోటిఫికేషన్ నుంచి ఫలితాల ప్రకటన దాకా.. అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. ఒక్కో పోస్టుకు రూ.2 కోట్లు, రూ.3 కోట్లు తీసుకుని ఉద్యోగాలిచ్చామంటూ ఆరోపించారని, లక్షల రూపాయలు ఖర్చుచేసి పెద్ద పెద్ద న్యాయవాదులను నియమించుకున్నారని చెప్పారు. నియామకాలు పూర్తయితే తమకు వ్యాపారం ఉండదన్న దురుద్దేశంతో అశోక్‌నగర్‌లోని కొన్ని కోచింగ్ సెంటర్లు ప్రతిపక్షాలకు మద్దతుగా నిలిచాయని విమర్శించారు. అయితే.. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా.. తనకు గ్రూప్–1 అభ్యర్థుల భవిష్యత్తు మాత్రమే కనిపించిందన్నారు.

# తెలంగాణపై కేంద్రం కక్ష కట్టింది



హైదరాబాద్, సెప్టెంబరు 27 (సందేశం టైమ్స్) : తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతినిచ్చే విషయంలో కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రాకుండా వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణ ఐటీ అసోసియేషన్ (టీటా) ఆధ్వర్యంలో శనివారం హైటెక్ సిటీలో నిర్వహించిన 'పిచ్ టు ప్రెస్'లో ఆయన పాల్గొన్నారు. వినూత్న ఆవిష్కరణలతో ఆకట్టుకున్న స్టార్టప్ కంపెనీలకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ఇటీవలే ఓ ప్రముఖ సెమీ కండక్టర్ల కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైంది. వారు కోరిన విధంగా భూముల కేటాయింపునకూ ప్రభుత్వం అనుమతించింది. ఇలా అన్ని అర్హతలున్న రాష్ట్రాన్ని విస్మరించి.. ఆ కంపెనీని బీజేపీ పాలిత ప్రాంతం అసోంలో పెట్టేలా కేంద్రం ప్రోత్సహించింది. ఇలాగే, మరో చిప్ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైతే.. కేంద్రంలో బీజేపీకి మద్దతుగా ఉన్నందున ఏపీకీ ఆ ప్రాజెక్టు కేటాయించింది"అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని అనుకూలతలు తెలంగాణకు ఉన్నాయని, ఇక్కడి పారిశ్రామిక విధానాలతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. కాగా, ఈ కార్యక్రమానికి మంత్రి మెట్రోలో ప్రయాణించి వచ్చారు. ఎల్బీనగర్ నుంచి రాయదుర్గం వరకు రోడ్డు మార్గంలో రావాలంటే.. 3 గంటల సమయం పడుతుందని, మెట్రోలో మాత్రం ఎలాంటి సమస్య లేకుండా వేగంగా వచ్చేశానని శ్రీధర్‌బాబు అన్నారు.



# ప్రకృతితో మమేకమయ్యే పండుగే బతుకమ్మ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 (సందేశం టైమ్స్):: మాతృత్వం, ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా వ్యాఖ్యానించారు. ఇది కేవలం పూల పండుగే కాదని.. జీవన సౌందర్యానికి ప్రతీక అని అన్నారు. శనివారం ఢిల్లీలోని రామజస్ కాలేజీలో తెలుగు విద్యార్థి సంఘం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో రేఖాగుప్తా, సీఎసఆర్ అపోలో హాస్పిటల్స్ వైస్‌చైర్మన్ ఉపాసన కొణిదెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రేఖా గుప్తా మాట్లాడుతూ ఢిల్లీలో స్థిరపడిన తెలుగు సమాజం.. తమ కష్టం, ప్రతిభతో నగరాన్ని తీర్చిదిద్ది ఇక్కడి సంస్కృతికి కొత్త రంగులు అద్దిందని కొనియాడారు. ఇక్కడికి వచ్చిన వేలాది మంది విద్యార్థుల ఉత్సాహం, వారి భాగస్వామ్యం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

# పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి



**రక్షణ కల్పిస్తాం.. లాభాలు తెప్పించే బాధ్యత తీసుకుంటాం.. ప్రభుత్వాలే మారాయి.. విధానాలు కాదు: రేవంత్**

**రూ.15,279 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు**

హైదరాబాద్, సెప్టెంబరు 27(సందేశం టైమ్స్) తెలంగాణ రాష్ట్రం పర్యాటకానికి గమ్యస్థానంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో అనేక పర్యాటక కేంద్రాలు, పురాతన, వారసత్వ కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని తెలిపారు. పర్యాటకరంగ పెట్టుబడిదారులు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. ఆ పెట్టుబడులకు తమ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని, లాభాలు తెప్పించే బాధ్యత కూడా తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటక శాఖ శిల్పారామంలోని సంప్రదాయ వేదికలో నిర్వహించిన 'పర్యాటక సదస్సు'కు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో రాష్ట్రంలో పర్యాటకరంగ విధానమంటూ లేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యాటక విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

# బలహీన వర్గాల నోటికాడి ముద్ద లాగొద్దు!



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోకు వ్యతిరేకంగా న్యాయపరమైన సమస్యలు సృష్టించి బలహీన వర్గాల నోటి కాడి ముద్ద లాగొద్దని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా వచ్చిన రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. గతంలో ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు (ఈబ్ల్యూఎస్) కేంద్రం 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరు వ్యతిరేకించలేదని అన్నారు. ఒకవేళ రాష్ట్రాలు పంపిన ప్రతిపాదనలు.. గవర్నర్, రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉంటే ఆ ప్రతిపాదనల్ని అమలు చేసుకోవచ్చని, ఇటీవల తమిళనాడు కోర్టు తీర్పు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని గుర్తు చేశారు.

# ఎమ్మెల్యే అల్టిమేటంతో కదిలిన పీసీబీ



జడ్చర్ల,సెప్టెంబరు27(సందేశం టైమ్స్): 'కాలుష్యాన్ని విడుదల చేస్తున్న అరబిందో ఫార్మాపై చర్యలు తీసుకుంటారా, లేదంటే ఆ పరిశ్రమను తగలబెట్టమంటారా' అంటూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఇచ్చిన అల్టిమేటంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు కదిలివచ్చారు. శనివారం జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ నరేందర్ ఆధ్వర్యంలోని బృందం అరబిందో ఫార్మాలో తనిఖీలు నిర్వహించింది. తాము రావడానికి ముందు పరిశ్రమలో కలుషిత నీటిని నిల్వ చేసే ట్యాంకులు శుభ్రం చేసి ఉంచడాన్ని అధికారులు గమనించారు. కలుషిత నీటిని పరిశ్రమ బయటకు వదులుతుండడాన్ని గుర్తించారు. పరిశ్రమలో నుంచి నీటిని వదిలేందుకు ఉన్న 8 ఔట్‌లెట్ల వద్ద నీటి నమూనాలను సేకరించారు. తనిఖీల్లో గుర్తించిన వాస్తవ పరిస్థితులపై తెలంగాణ పీసీబీ సభ్య కార్యదర్శి రవినాయక్‌కు నివేదిక ఇస్తామని నరేందర్ తెలిపారు. కాగా, పీసీబీ అధికారులు ఇచ్చే నివేదికలో వాస్తవాలు లేకుంటే అన్నంత పనిచేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. పీసీబీ తనిఖీలు చేపట్టడంతో పరిశ్రమను తగలబెడతానన్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని చెప్పారు.

# కమీషన్లు రావనే బీఆర్ఎస్ హయాంలో ఇళ్లు కట్టలేదు



సికింద్రాబాద్, సెప్టెంబరు 27 (సందేశం టైమ్స్): కమీషన్లు రావనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వలేదని రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. భారీగా కమీషన్లు దండుకోవచ్చనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో ఏడాదికి లక్ష ఇళ్లు నిర్మించి ఇచ్చినా, ఈ పాటికి పది లక్షల ఇళ్లు పేదలకు దక్కేవని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత భాగా లేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని రసూల్‌పురా జోపిడి సంఘంలో రూ.22.32 కోట్లతో 5 బ్లాక్‌లుగా నిర్మించిన 288డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి పొంగులేటి శనివారం ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూఅర్బన్ ప్రాంతాల్లో పెండింగులో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేస్తామని తెలిపారు. సొంత స్థలాలు కలిగిన వారికి ఇళ్ల నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త చెబుతుందన్నారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రసూల్‌పురాలో గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నిధుల కొరతతో పెండింగ్‌లో ఉండగా, తమ ప్రభుత్వం నిధులు కేటాయించి, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిందని వెల్లడించారు.

# సూర్యాపేటలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





సూర్యాపేట, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కుటుంబ సమేతంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఘనంగా ప్రారంభించారు. గౌరమ్మకు పూజలు నిర్వహించి వేడుకలకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలతో పూజించే సంస్కృతి ప్రత్యేకంగా తెలంగాణలోనే వుందని, మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అలకరించి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ జరుపుకునే ఈ వేడుకలు కనువిందుగా ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ ఆనందంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కలెక్టరేట్ మహిళా ఉద్యోగులతో కలెక్టర్ సతీమణి స్వయంగా బతుకమ్మ ఆడటం విశేషం. కలెక్టరేట్ ప్రాంగణమంతా పాటలతో, ఆటలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. బతుకమ్మ పోటీల్లో మొదటి బహుమతి మహిళా, శిశు సంక్షేమ శాఖకు, రెండో బహుమతి డి.ఆర్.డి.ఏ. శాఖకు, మూడో బహుమతి ఐడీఓసి సిబ్బందికి లభించాయి. ప్రత్యేక బహుమతిని టి.ఎన్.ఎన్. కళాకారులు దక్కించుకున్నారు. బహుమతులను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డి.డబ్ల్యూ.ఓ దయానందరాణి, డి.సి.ఓ పద్మ, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డితో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వరాష్ట్రం కోసం పరితపించిన మహావ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ :

## నీలం మధు ముదిరాజ్.

## చిట్కుల్ లో ఘనంగా కొండా జయంతి వేడుకలు..లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన నీలం..



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ (సెప్టెంబర్ 27)కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ ఎన్ఎమ్ఆర్ క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్,ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్వాతంత్ర సమరయోధులు మరియు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత ఉన్న నాయకులు అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు..

# భక్తులకు లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



సందేశం టైమ్స్ :పుల్కల్ మండల్ ప్రతినిధి 27సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. రోజుకో అలంకారంలో అనుగ్రహించే దుర్గమ్మ...బాలా త్రిపురసుందరి, గాయత్రి , అన్నపూర్ణ, శ్రీ కాత్యాయనీ, మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చింది. ఉత్సవాల్లో ఆదో రోజైన సెప్టెంబర్ 27 శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తోంది. త్రిపురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవీ ఉపాసకులకు ఈమె ముఖ్య ఉపాస్యదేవతగా కొలుస్తారు. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం ఈమెది. పంచదశాక్షరీ మహామంత్రం అధిష్ఠాన దేవతగా లలితా త్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి లలితాదేవి. చెరకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో, కుడివైపు శ్రీ మహాలక్ష్మీదేవి, ఎడమవైపున సరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. లలితా అమ్మవారి దర్శనం దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్య అభీష్టాలను సిద్ధింపచేస్తుంది. లలితా త్రిపురసుందరీ దేవి విద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహార రూపిణి. లలితా అష్టోత్తరంతో పూజించాలి. "ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమ:" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. మాంగల్యభాగ్యం కోరుతూ సువాసినులకు పూజ చేయాలి. ఈరోజు లలితా త్రిపుర సుందరీ దేవిని ఎరుపు రంగు వస్త్రాలతో అలంకరించాలి. ఎర్రటి పూలతో పూజించాలి. అప్పాలు, పులిహోర, రవ్వ కేసరి మీ శక్తిమేకు నైవేద్యం సమర్పించాలి. త్రిపుర సుందరి అంటే మూడు లోకాలను పాలించే దేవత అని అర్థం. భండాసుర సంహారం కోసం అవతరించిన లలితా త్రిపుర సుందరి భీకరమైన యుద్ధం చేసింది. త్రిపుర సుందరీదేవి నామాలను నిత్యం స్మరించుకునే వారి ఇంట సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ప్రకృతిశక్తికి ప్రతీక లలితాదేవి. పంచభూతాలన్నీ ఒకదానిలో ఒకి ఇమిడి ఉన్నాయి..శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనే 5 రూపాల్లో ఒకదానిలో ఒకటి చొచ్చుకొని ఉన్నాయి. వీటన్నింటిలోనూ మరో శక్తి ఇమిడి ఉంటుంది..ఆ శక్తినే లలితగా భావిస్తారు. ఇంకా అర్థమయ్యేలా చెప్పాలంటే.. ఓజోన్ పొర లోపలి భాగంలో జీవశక్తి వృద్ధి చెందుతుంది. ఈ అంశాన్ని శ్రీ సూక్తం (హిరణ్యప్రాకారాం ఆర్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయంతీం) ఈ శక్తి హిరణ్య ప్రాకారాంతర్గతం అని చెబుతారు. అంటే హిరణ్య ప్రాకారమే ఓజోన్ పొర. ఈ ఓజోన్ పొరకు బయట జ్వలంతిగా లోపలివైపు ఆర్ద్రగా కనిపిస్తుంది. భూమిని శివలింగంగా భావిస్తే దానిచుట్టూ ఆవరించి ఉన్న అమ్మవారు లలిత. దీనికి సింబాలిక్ గానే లలితా త్రిపుర సుందరి ఫొటోస్ లో శివుడిపై కూర్చున్న అమ్మవారిని చూస్తుంటాం. లిలతా అమ్మవారి ఉపాసన సౌమ్యత్వాన్ని పెంచుతుంది. శ్రీచక్ర స్థితంగా కనిపించే లలితా త్రిపుర సుందరి శక్తిని ఖడ్గమాలగా కూడా కొలిచే సంప్రదాయ ఉంది. ఆత్మ, మనస్సు, శరీరం అనేవి 3 పురాలు. ఈ త్రిపురాలలో ఉండే రాక్షసత్వం (త్రిపురాసురులు) తొలగించుకుంటే అమ్మ సౌందర్యాన్ని నింపి త్రిపుర సుందరిగా వెలుగుతుంది. పాంచభౌతికశక్తి సమాహారమ్మైన అమ్మవారిని తత్త్వాన్ని ఉపాసిస్తే ఈ పాంచభౌతిక శరీరంలో అన్ని భాగాల్లోను అనంతమ్మైన శక్తి చేకూరుతుంది.

# శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి టీవీ బహుమానం






సందేశం టైమ్స్:, సంగారెడ్డిజిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27, మనూర్ మండలం:సంగారెడ్డి జిల్లా, మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ బోరంచ నల్ల పోచమ్మ తల్లి దేవస్థానానికి వెంకలే పుండ్లికు , వారి సతీమణి వెంకలే లక్ష్మి , గ్రామం: భీమ్రా, మండలం: కాంగ్టి నుండి 32 ఇంచుల క్సియామి టీవీని బహుమతిగా అందజేశారు. ఆలయంలోని భక్తుల సౌకర్యార్థం దాతలు చేసిన ఈ సేవాభావానికి ఆలయ ప్రధాన అర్చకులు సిద్దు స్వామి మరియు ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, మరియు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సత్కార్యానికి శ్రీ నల్ల పోచమ్మ తల్లి వారి ఆశీస్సులతో వెంకలే కుటుంబానికి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటున్నారు. శక్తి స్వరూపిణి జగన్మాత అయిన నల్ల పోచమ్మ తల్లి అనుగ్రహంతో ఆలయ అభివృద్ధికి భక్తులు మరియు దాతల సహకారం కొనసాగాలని ఆలయ ప్రధాన విశ్వాసితులు ఆకాంక్షించారు.

# ఆచార్య కొండల లక్ష్మణ్ బాపూజీ 110 వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ సంఘం.




సందేశం టైం : నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 27 : సంగారెడ్డి పట్టణం లో %ఖీ=ా% వద్దగల ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్వతంత్ర సమరంలో పాల్గొన్న మహా నాయకుడు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పోరాడి తెలంగాణ రావడానికి ముఖ్య నాయకులలో ఒకరు మరియు తెలంగాణ సాధించడానికి తన ఇంటిని కూడా ఆఫీసుగా మార్చి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు బీసీల కోసం పోరాటం కూడా చేసిన యోధులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర స్వామి ముఖ్య సలహా దారులు చంద్రయ్య స్వామి కార్యదర్శులు సుధాకర్ కొండల్ మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# 14 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా

## పట్టించుకోని అధికారులు



సందేశం టైం : నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 27 మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడిపేద్దాపూర్ గ్రామం లో సర్వేనెంబర్ 863 లోని 14 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. కొంతమంది రియల్ ఎస్టేట్లు. స్థానికుల చేతిలో అక్రమనకు గురైనట్టు గ్రామస్తులు తెలిపారు. శనివారం గ్రామస్తులందరూ ఏకమై. అక్రమదారులు పోసిన రాళ్లు మట్టిని. జెసిబి సహాయంతో తొలగించారు. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవస్థానంలో శ్రీ చాముండేశ్వరి దేవి అలంకరణ, మహా చండీ హెూమం

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 27సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా మనూర్ మండల్ బోరంచ గ్రామం లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవస్థానంలో రేపు ఆదివారం (తేది: 28-09-2025) ఉదయం 9 గంటలకు అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ చాముండేశ్వరి దేవి అలంకరణతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవంలో, శ్రీ 108 సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామిజి గారి నేతృత్వంలో మహా చండీ హెూమం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు స్వామి గారి దివ్య హస్తాల ద్వారా మహా పూర్ణాహుతి జరుగుతుంది. ఈ మహెూత్సవం అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేయబడింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందగలరని ఆలయ ప్రధాన అర్చకులు సిద్దు స్వామి, మరియు ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులు కోరుతున్నారు.







# సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సందేశం టైం : నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 27 అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు మహిళలు. ప్రకృతిని పూజించే పండగ బతుకమ్మ. ఆడబిడ్డలంతా ఆనంద ఉత్సాహంతో జరుపుకునే పండగ తిరొక్క పూలతో బతుకమ్మను పేరించి బతుకమ్మ ఆడారు. బహిరందిబ్బ గ్రామ మహిళలు. వేడుకల్లో చివరి రోజు అయినటువంటి సద్దుల బతుకమ్మను ఆడపిల్లలు ఘనంగా జరుపుకున్నారు.

# సంపాదకీయం

## జీఎస్టీ తగ్గింపు ఎలాంటి సంస్కరణ

దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి ఏమిటి? ఈ విషయాన్ని తెలుసుకునేందుకు నేను నెల నెలా రిజర్వ్ బ్యాంక్ బులెటిన్ కోసం ఎదురుచూస్తుంటాను. స్థూల దేశీయోత్పత్తి, ద్రవ్యోల్బణం, ఉపాధి, వాణిజ్యం మొదలైన కీలక సూచికల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం పనితీరును విశ్లేషించే 'స్టేట్ ఆఫ్ ది ఎకానమీ' (దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి) వ్యాసాన్ని శ్రద్ధాసక్తులతో చదువుతాను. ఆ వ్యాసం ఆరంభంలో ఒక హెచ్చరిక ఉంటుంది. అది నన్ను తప్పక ఉల్లాసపరుస్తుంది. సెప్టెంబర్ బులెటిన్‌లోని ఆ హెచ్చరిక ఇలా ఉన్నది: 'ఈ వ్యాస రచనలో డాక్టర్ పూనమ్ గుప్తా (డిప్యూటీ గవర్నర్) సమకూర్చిన మార్గదర్శకత్వం, నిశితంగా చదివి మార్పులు, చేర్పులకు చేసిన సూచనలను కృతజ్ఞతాపూర్వకంగా అంగీకరిస్తున్నాము... ఈ వ్యాసంలో వ్యక్తమైన అభిప్రాయాలు రచయితలవే గానీ, భారతీయ రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయాలు కావు'. ఈ మాటలు నాకు గొప్ప వినోదం. ఎందుకంటే గవర్నర్ ఆమోదం, అనుమతి లేకుండా ఒక్క మాట కూడా ఆర్బీఐ నుంచి వెల్లడవదు. డిప్యూటీ గవర్నర్ అకడమిక్ పరిశోధనా పత్రం లేదా ప్రసంగం సైతం ముందుగా గవర్నర్ ఆమోదం పొంది తీరుతుంది. ఏవైనా ఆయన అనుమతితో మాత్రమే జరుగుతాయి.ఆ హెచ్చరికను ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. ఆ వ్యాసాన్ని దేశంలో చాలా మంది, ముఖ్యంగా అర్థశాస్త్ర బోధన, పరిశోధనలలో ఉన్నవారు చదువుతుంటారు. దాని నుంచి విస్తారంగా ఉటంకింపులు చేస్తారు. ఆ వ్యాసంలో పదే పదే ప్రస్తావితమయ్యే పదం ఒకటి ఉన్నది: 'అనిశ్చితి'. అవును, అనిశ్చితే, ఒకచోట కాదు, ఎల్లెడలా. ద్రవ్యోల్బణం, ధరలు, ఉద్యోగిత, వేతనభత్యాలు, పెట్టుబడులు, ఆదాయాలు, పన్నులు, విదేశీ వాణిజ్యం మొదలైన విషయాలలో ఎంతో అనిశ్చితి. ప్రభుత్వమూ, రిజర్వ్ బ్యాంక్ కూడా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాయి, మరెన్నో చర్యలు చేపట్టాయి. అయినా అనిశ్చితే! ఈ అనిశ్చితి ఆర్థికేతర రంగాలకూ వ్యాపించింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్, ఓటర్ జాబితాలు, ఎన్నికల, చట్టాలు, వాటిని అమలుపరిచే విధి విధానాలు, విదేశాంగ విధానం, ఇరుగుపొరుగు దేశాల పట్ల అనుసరించాల్సిన విధానం మొదలైన విభిన్న విషయాలలో కూడా అనిశ్చితి ఎక్కువగానే ఉన్నది. వాస్తవంగా అనిశ్చితి అనేది ఆర్థికంగా, ఇతరత్రా దేశ ప్రస్తుత స్థితిగతులను నిర్వచిస్తోంది.భారత ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత అనిశ్చిత పరిస్థితులకు కారణమేమిటి? రిజర్వ్ బ్యాంక్ చెప్పే మాట ఒక్కటే: 'ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన కోలుకొంటోంది'. ఇక్కట్ల నుంచి బయటపడేందుకు ప్రభుత్వం మాదిరిగానే రిజర్వ్ బ్యాంక్ కూడా ఏదో ఒక అంశాన్ని ఆసరాగా తీసుకోవడం పరిపాటి. ఆర్థిక వ్యవస్థను సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వానికి తట్టిన తరుణోపాయం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల తగ్గింపు. ఈ రేట్ల తగ్గింపు జీఎస్టీ సంస్కరణల్లో ఒక మైలు రాయి అని రిజర్వ్ బ్యాంక్ అభివర్ణించింది. అవునా? జీఎస్టీని అధిక స్థాయిలో బహు విధంగా నిర్ణయించడమే అసలు పాపం. మరి ఆ అధిక, అనేక రేట్లను తగ్గించడంలో 'సంస్కరణ' ఏముంది? అయినా అదెలా సంస్కరణాత్మక చర్య అవుతుంది? జీఎస్టీ చట్టాల రూపకల్పన సక్రమంగా లేదు. జీఎస్టీ వ్యవస్థ నిర్మాణం తప్పుడు రీతుల్లో ఉన్నది. దాని నియమ నిబంధనలు తప్పు. పన్ను రేట్లు శుద్ధ తప్పు. బహు విధంగా, అందునా అత్యధికంగా ఉన్న పన్ను రేట్లను తగ్గించడమనేది పథ నిర్దేశక సంస్కరణ ఎలా అవుతుంది?అయితే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఆ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు 2,00,000 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని అంచనా వేస్తున్నారు. 2025%–%26 ఆర్థిక సంవత్సరంలో రూ. 3,57,00,000 కోట్లు నామమాత్ర స్థూల దేశీయోత్పత్తికి వ్యతిరేకంగా 'అదనపు' డబ్బు 0.56 శాతం (ఇది జాతీయ రుణం%–% జీడీపీ నిష్పత్తిని కచ్చితంగా సూచిస్తుంది. ఈ నిష్పత్తిని దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణంతో పోలిస్తే అప్పులను తిరిగి చెల్లించగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. జాతీయ రుణం%–%జీడీపీ నిష్పత్తి అధికంగా ఉంటే ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదం వాటిల్లవచ్చు) మన దేశంలో కిరాణా విపణి వార్షిక విలువ రూ. 82,00,000 కోట్లు అని అంచనా. దీనికి వ్యతిరేకంగా 'అదనపు' డబ్బు 2.4 శాతంగా ఉన్నది. అదనపు కిరాణా వ్యయం వినియోగాన్ని పెంపొందిస్తుంది. అయితే దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ పెరుగుదల ప్రభావాన్ని అత్యుక్తులతో చెప్పడం సబబేనా?జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు ఆదా అయ్యే రూ.2,00,000 కోట్లు పూర్తిగా వినియోగంలోకి వెళ్లుతుందా? వెళ్లదు. అధికారిక సమాచారం ప్రకారం కుటుంబ రుణాల మొత్తం పరిమాణం జీడీపీలో 40 శాతానికి పెరిగింది. కుటుంబ పొదుపుల మొత్తం జీడీపీలో 18.1 శాతానికి పడిపోయింది. ఈ కారణంగా ఆదా అయ్యే జీఎస్టీ 'డబ్బు'లో కొంత రుణాలు తీర్చుకోవడానికి, మరి కొంత పొదుపులు పెంచుకోవడానికి వినియోగమవుతుంది జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగ వ్యయం పెరుగుతుందనే అంచనాతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే అది వినియోగం, ఉత్పత్తి, పెట్టుబడి ఆవృతిని వేగవంతమూ, సమృద్ధమూ చేసేందుకు దోహదపడుతుందా? సర్కారీ%–%ఆర్థికవేత్తలు మాత్రమే ఈ ప్రశ్నకు సానుకూలంగా ప్రతిస్పందిస్తున్నారు. ఇతర ఆర్థికవేత్తలు సంభావ్య సానుకూలతలను సంశయిస్తున్నారు.జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావంపై ఆర్థిక మంత్రిత్వశాఖ, రిజర్వ్ బ్యాంక్ సంపూర్ణ ఏకీభావంతో ఉన్నాయి. జూన్ 19, 2025న ఆర్థిక మంత్రిత్వశాఖ సంప్రతింపుల కమిటీ పరిశీలనకు నివేదించిన ఒక పత్రంలో మొదటి రెండు పేజీలలోనే ఈ శీర్షికలు ఉన్నాయి: 'ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరిగిన అనిశ్చితిబీ మందగించిన ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడులు'. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు ఇలా ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సజావుగా, సుదృఢంగా ఉన్నది. అయినా ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కఠిన సంస్కరణలను అమలుపరిచేందుకు సుముఖంగా లేరు. నిజం చెప్పాలంటే వాటిని అమలుపరచగల పరిస్థితి కూడా లేదు. 'జీవన సౌలభ్యం', (ఒక వ్యక్తి లేదా సమాజం జీవన స్థితిగతుల నాణ్యతను సూచించే భావన. ఆర్థిక అవకాశాలు, విద్యా వైద్య వసతులు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ స్వచ్ఛత మొదలైన అంశాల ప్రాతిపదికన జీవన సౌలభ్య స్థాయిని నిర్ధారిస్తారు) 'వ్యాపార సౌలభ్యం' (ఒక దేశంలో లేదా ప్రాంతంలో వ్యాపారం ప్రారంభించడం, నిర్వహించడం, నియమ నిబంధనలు పాటించడం ఎంత సులభంగా ఉందో తెలిపే సూచిక ఇది) గురించి ప్రధాన మంత్రి చక్కగా మాట్లాడుతున్నారు. అయితే మాటలతో అవి సిద్ధిస్తాయా? కఠిన సంస్కరణలను అమలుపరిచి తీరాల్సిందే.భారత్ సంపూర్ణంగా ఒక బహిరంగ, పోటీదాయక ఆర్థిక వ్యవస్థగా పరిణమించి తీరాలి.

## బతుకమ్మ పండుగ సందర్భంగా బంతిపూల పంపిణీ కార్యక్రమం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 27సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా జోగిపేట, శనివారం రోజున ఆందోళన జోగిపేట మున్సిపాలిటీ మూడవ పరిధి మల్లన్న కాలనీవాసులకు యువజన నాయకుడు జిన్నా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఇంటింటికి పూల పంపిణీ చేయడమైనది తెలంగాణ రాష్ట్రానికి బతుకమ్మ ఒక ముఖ్యమైన సంస్కృతి పండుగ ఇది ఇప్పుడు రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగింది. బతుకమ్మను గౌరవ దేవిగా భావిస్తారని కావున ఆడపడుచులందరికీ తమ సోదరీ సోదరీమణులకు భావిస్తూ పూల పంపిణీ చేయడం జరిగింది

## సంగారెడ్డి జిల్లా లోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి.



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 27సెప్టెంబర్ ఆంధ్ర %–% ఒడిశా సరిహద్దు వద్ద వాయుగుండం భూభాగాన్ని దాటి ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సమీపంలో ఉంది. దీని ప్రభావంతో మరో 24 గంటల పాటు సంగారెడ్డి జిల్లాలో చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు.. జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలి... తక్షణ సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలి 08455276155.. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గల పరిధిలోని మండలాలకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య కోరారు.

## వెలిగొండ ఫీడర్ కాలువ లైనింగ్‌కు రూ.456 కోట్లు

ఒంగోలు,ె సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): ప్రకాశం జిల్లాలో నిర్మాణంలో ఉన్న వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి మరో కీలక అడుగు ముందుకు పడింది. ఫీడర్ కాలువకు కాంక్రీట్ లైనింగ్, సిమెంటు గోడల నిర్మాణానికి రూ.456 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. కృష్ణా నది నుంచి టన్నెల్ ద్వారా నీటిని తీసుకుని 21.80 కి.మీ పొడవైన ఈ ఫీడర్ కాలువ ద్వారా రిజర్వాయర్‌కు తరలించాల్సి ఉంది. వెలిగొండ పనులు పూర్తికాకుండానే.. గత ఎన్నికలకు ముందు నాటి సీఎం వైఎస్ జగన్ ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు శిలాఫలకం వేసిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టు పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. గత ఏడాది అక్టోబరు 29న జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్ర



మంత్రులు డీఎసబీవీ స్వామి, గొట్టిపాటి రవికుమార్‌లతో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. పలు లోటుపాట్లను గుర్తించారు. ప్రత్యేకించి ఫీడర్ కాలువ తెగిపోయి, భారీ రంధ్రాలు పడి ఉండడం గమనించి తగు చర్యలు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కాలువకు పూర్తిగా కాంక్రీటుతో లైనింగ్ చేయాలని, అక్కడక్కడా సిమెంటు గోడలు నిర్మించాలని.. అందుకు రూ.456 కోట్లు అవసరమవుతాయని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ప్రతిపాదనలు పంపారు. ఇటీవల సీఎం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో వచ్చే ఏడాది ఆగస్టుకు వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ పనులు, పునరావాస చర్యలకు రూ.2,059 కోట్లు అవసరమని అధికారులు

## మెదక్ లోని 79 వ స్త్రీల మైత్రి ఫార్మన్స్ డే ఘనంగా జరుపుకోవడం జరిగింది.



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 27): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి పాస్టరేట్ లోని దైవ సేవకులు మరియు సంఘ సభ్యులు మెదక్ బయలు దేరి అక్కడ ఊరేగింపులో పాల్గొని ఆటపాటలతో ఘనంగా ఉత్సాహపరిచారు.మరియు పాస్టర్ కమిటీ సభ్యులు యూత్ అదే విధంగా స్త్రీల

మైత్రి సెక్రెటరీ మరియు మరవెల్లి గురువులు రెవరెండ్ దేవదాస్ జ్యోతి అమ్మగారు మరియు గ్రామ సంఘ సభ్యులు మెదక్ లో జరిగిన స్త్రీల మైత్రి ఆరాధనలో పాల్గొన్నారు అదేవిధంగా మరవెల్లి గ్రామ స్త్రీలు కోలాటం వేస్తూ మెదక్ లోని అక్కడికి వచ్చినటువంటి స్త్రీలకు ఉత్సాహపరిచారు. ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది



## జైల్లో చదువుతో.. గోల్డ్ మెడల్

### గుంటూరుకు చెందిన మహిళా ఖైదీ ప్రతిభ

రాజమహేంద్రవరం సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తూ డిగ్రీ చదువుకున్న ఓ మహిళ గోల్డ్ మెడల్ సాధించింది. జైలు అధికారులు తెలిపిన వివరాల మేరకు.. 2020లో జరిగిన హత్య కేసులో గుంటూరు జిల్లాకు చెందిన డి.నాగరాజకుమారికి శిక్ష పడింది. గత ఐదేళ్లుగా రాజమహేంద్రవరం మహిళా సెంట్రల్ జైలులో ఖైదీగా ఉంది. జైల్లో ఉంటూనే 2021 నుంచి 2024 వరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదువుకుంది. ఆమె ఇటీవల బెయిల్‌పై విడుదలైంది. వర్సిటీ గోల్డ్ మెడల్ వచ్చిన విషయాన్ని జైలు సూపరింటెండెంట్ వసంత సదరు నాగరాజకుమారికి శుక్రవారం తెలిపారు. మహిళా సెంట్రల్ జైలులో ఇప్పటి వరకు 32 మంది ఖైదీలు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు పూర్తి చేశారని, ఇద్దరు పీజీ చేశారని తెలిపారు.



జైలు అధికారుల ప్రోత్సాహంతోనే..

'జైలు అధికారుల ప్రోత్సాహంతో ఉన్నత విద్య అభ్యసించా. జైలు అనేది సంస్కరణలకు నిలయం. ఖైదీల జీవితాలను చక్కదిద్దేందుకు అక్కడి సిబ్బంది ఎంతో ప్రయత్నిస్తుంటారు. జైలులో చదువుకోవడమే కాకుండా టైలరింగ్, పెయింటింగ్ వంటివి నేర్చుకున్నా. ఈనెల 30న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్ అందుకోవడానికి వెళ్తాను.'

# శిశువు మృత్యువాత



పూసపాటిరేగ సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్):వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ శిశువు మృతి చెందిందని రెల్లివలస పీహెచ్‌సీ వద్ద బాధిత కుటుంబీకులు ఆందోళన చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. చల్లవానితోట గ్రామానికి చెందిన వి.రాధిక నిండు గర్భిణి. ఆమెకు గురువారం రాత్రి పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో భర్త సన్యాశిరావు వెంటనే రెల్లివలస పీహెచ్‌సీకి తీసుకు వచ్చారు. అయితే అక్కడి సిబ్బంది ఆమెను రాత్రి ఆసుపత్రిలోనే ఉంచి.. ఉదయం 7గంటలకు ప్రసవం చేసే గదిలోకి తీసుకువెళ్లారు. వైద్యాధికారిణి కాసేపటిలో వస్తారంటూ కాలయాపన చేశారు. వేరే ఆసుపత్రికి తీసుకువెళ్తామంటే తీసుకు వెళ్లనివ్వలేదని సన్యాశిరావు తెలిపారు. క్లిష్ట పరిస్థితిలో 108కి ఫోన్ చేయగా, ఆ సిబ్బంది వచ్చి వారు బిడ్డను తీసేశారు. ఉదయం 9గంటలకు వైద్యాధికారిణి వచ్చారు. అయితే తల్లీ బిడ్డను 108 వాహనంపై విజయనగరం ఘోషాసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే శిశువు మృతి చెందినట్లు అక్కడి ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. దీంతో మృత శిశువును పట్టుకుని రెల్లివలస పీహెచ్‌సీ వద్ద కుటుంబీకులు, బంధువులు ఆందోళనకు దిగారు. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే మృతిచెందినట్లు వారు ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ దుర్గాప్రసాద్ అక్కడికి చేరుకుని, వారికి నచ్చజెప్పారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీనిపై పీహెచ్‌సీ వైద్యాధికారిణి భాగ్యరేఖ మాట్లాడుతూ శిశువు మెడకు పేగు చుట్టుకు పోవటంతో పాటు మరి కొన్ని కారణాల వల్ల ప్రసవానికి ఇబ్బందులు తలెత్తాయని చెప్పారు. 108 వాహన సిబ్బంది వచ్చి ప్రసవం చేయకపోతే తల్లికి కూడా ప్రాణాపాయం సంభవించేదని తెలిపారు.

# నెట్టికంటికి రూ.2.25 కోట్లు

## దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న అధికారులు, అర్చకులు

## రాతి ముఖమండపం నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలు



గుంతకల్లు టౌన సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి గర్భాలయం, విమాన గోపురం, ముఖమండపం రాతితో నిర్మించేందుకు దాతలు ముందుకొచ్చారు. కర్ణాటకలోని రాయచూరు పట్టణానికి చెందిన నవోదయ విద్యాసంస్థల అధినేత, తెలంగాణ రాష్ట్రంలోని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే రాజేంద్రరెడ్డి కసాపురం ఆ లయంలో గర్భాలయం, విమాన గోపురం, ముఖమండపాన్ని రాతితో నిర్మించేందుకు రూ.2.25 కోట్లు ఇవ్వనున్నారు. ఈ మేరకు అంగీకార పత్రాన్ని ఆ లయ ఈఓ విజయరాజుకు రాయచూరులో అందజేశారు. అనంతరం ఆయనకు వేదపండితులు, అర్చకులు.. స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాల ను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రాఘవాచార్యులు, వేదపండితులు సాయికుమార్‌శర్మ, ఏఈఓ వెంకటేశ్వరుడు పాల్గొన్నారు.

# 14 కిలోలతో గంజాయి స్మగ్లర్ అరెస్టు




పలాస సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): తమి ళనాడు రాష్ట్రానికి చెం దిన మోరీస్ అనే గం జాయి స్మగ్లర్ 14కిలల తో పట్టుబడినట్టు రైల్వే ఎస్ఐ ఎ.కోటేశ్వరరావు తెలి పారు. రైల్వేస్టేషన్ ప్లా ట్ ఫారం-2లో విధులు నిర్వహిస్తున్న రైల్వే పోలీసులకు ఎరుపు రంగు బ్యాగుతో అనుమానాస్పదస్థితిలో ప్రయాణికుడు ఒకరు కనిపించారు. ఆయన్ను ప్రశ్నించి బ్యాగ్ తనిఖీ చేయగా గంజాయి బయటపడిందన్నారు. నిందితుడు మోరీస్ ఒడిశా రాష్ట్రం రాయఘడ కు చెందిన రాహుల్ అనే గంజాయి పండించే వ్యక్తివద్ద రూ.71 వేలకు కొనుగోలు చేసుకొని తమిళనాడు తరలిస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు ఆయన్ను అ రెస్టు చేసి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈయన్ను విశాఖ రైల్వే కోర్టులో హాజరుపరుస్తున్నట్టు తెలిపారు.

# తప్పు చేయాలంటే భయపడాలి

## వనటౌన పోలీస్‌స్టేషనలో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే



హిందూపురం, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): తప్పు చేసేవారెవరైనా పోలీసులను చూస్తే భయపడేలా చే స్తామని ఎస్పీ సతీషకుమార్ హెచ్చరించారు. స్థానిక వనటౌనపోలీస స్టేషనను ఆయన తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టవేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రోనల సాయంతో రాత్రివేళల్లో కూడా నేరస్తులను గుర్తించేందుకు త్వరలోనే శ్రీకారం చుడుతామన్నారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో అధిక వడ్డీ వసూలు చేసేవారు, భూకబ్జాలు, చీటింగ్ చేసేవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమ మద్యం, పేకాట నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. జిల్లాలో భూసమస్యలు అధికంగా ఉన్నాయని, అలా వచ్చిన వారికి అవగాహన కల్పించి రెవెన్యూ, కోర్టుకు వెళ్లేలా చర్యలు చేపడతామన్నారు. అంతకుముందు ఆయన సూగూరు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం సీఅండ్ఐజీ చర్చికి వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుంచి మసీదుకు వెళ్లి ప్రార్థన ల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, సీఐలు ఆంజనేయులు, జనార్దన, అబ్దుల్ కరీంలు ఉన్నారు.

బ్యాంకు కేసుపై ఆరా

హిందూపురానికి వచ్చిన జిల్లా ఎస్పీ సతీషకుమార్ వనటౌన పోలీస్ స్టేషన బంగ్లాలో డీఎస్పీ, సీఐలతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గంలో రాజకీయ ముసుగులో ఉన్న కొంతమంది నేరస్థులు, దందాలు చేసేవారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తూమకుంట చెక్‌పోస్టులో జరిగిన బ్యాంకు దోపిడీ కేసుపై లోతుగా ఆరాతీశారు. పోలీసస్టేషనలో రికార్డులు పరిశీలించారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



అమరావతి బ్యూరో సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశా వర్కర్లుగా మార్పులు చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్‌కు, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఇతర నాయకులు వినతి పత్రాన్నిఅందజేశారు. నాణ్యమైన యూనిఫాం అందజేయాలని, రూ.20 వేలు దహసన సంస్కారాల ఖర్చులు, నాణ్యమైన సెల్ ఫోన్ ఇవ్వాలని, జనాభా సంఖ్యకు తగ్గట్టుగా ఆశాల పోస్టులు పెంచాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆశా వర్కర్లతో పెన్షన్ల పంపిణీ చేయించరాదని, ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చనిపోయిన ఆశాల స్థానంలో కుటుంబంలో అర్హులైన వారిని నియమించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ స్పందిస్తూ.. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, పెన్షన్లు పంపిణీ చేయాల్సిన అవసరం లేదన్నారని తెలిపారు.

# మాదకద్రవ్యాల రవాణాను అరికట్టాలి



పార్వతీపురం, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసే వారికి విధిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. అటవీ ప్రాంతం మీదుగా జరిగే మత్తు అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా పెట్టాలి. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వల్ల కలిగే చెడు ప్రభా వాలపై గ్రామస్థాయిలో, విద్యా సంస్థలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ విషయంలో అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలి.' అని తెలిపారు. అనంతరం ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ.. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులు, సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిత్యం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 17 కేసుల్లో 40 మందిని అరెస్టు చేశామని, 2,054 కేజీల గంజాయిను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. 16 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. అనుమానంగా ఉండే దుకాణాలు, వాహనాలపై నిఘా పెట్టి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ ఎం.రాంబాబు, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డీఎఫ్‌వో ప్రసూన, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్రసాద్‌రెడ్డి, డీఎంహెచ్‌వో భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొణిదెన- గంగపాలెం గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు



బల్లికురవ సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్):మండలంలోని కొణిదెన- గంగపాలెం మధ్య రహదారి, వంతెన పూర్తిగా దెబ్బతింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడు తోంది. ఇటీవల భారీ వర్షాలు కురవటంతో పెద్దఎత్తున వర్షపు నీరు రోడ్డుపై నిలిచింది. దీంతో రాకపోకలు స్తంభించాయి. మండలం లోని కొణిదెన ఉప్పుమాగులూరు పంచాయతీ రాజ్ బీటీ రోడ్డులో గంగపాలెం సమీపంలో ఉన్న నేల చప్టా పూర్తి స్థాయిలో ధ్వంసమైంది. ఈ చప్టాలో ఉన్న గోతులలో నీరు నిలబడడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. పెద్దవాహనాలు ఈ రోడ్డులో వచ్చే వీలులేక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం గ్రానైట్ ముడిరాయి లారీలు తిరిగే రోడ్డులో రాకపోకలు లేక పోవడంతో పరిశ్రమలకు రాళ్ల రవాణా నిలిచి పోయింది. ద్విచక్ర వాహనాల వారు మాత్రం చప్టా అంచులో ఉన్న కొద్ది పాటి రోడ్డులో భయం భయంతో ప్రయాణం సాగిస్తున్నా రు. ఈ రోడ్డు అధ్వాన స్థితికి చేరిం దని కొణిదెన గ్రామం నుండి ఉప్పు మాగులూరు వరకు రోడ్డులో మోకాటి లోతు గోతులు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ రోడ్డుకు నిధులు మంజురు చేసి నేల చప్టా ఎత్తుపెంచి రోడ్డును అభివృద్ధి పరచాలని కోరుతున్నారు.

# ఆర్‌టిసి బస్సును ఢీకొట్టిన బొలెరో యువకుడు మృతి




మార్టూరు రూరల్ (బాపట్ల) సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): ఆర్‌టిసి బస్సును బొలెరో వాహనం ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన బాపట్ల జిల్లాలో జరిగింది. మార్టూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ఈరోజు వేకువ జామున జాతీయ రహదారిపై ఆగి ఉన్న కనిగిరి డిపో ఆర్టీసీ బస్సును బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో వాహనంలో నిద్రపోతున్న ఒంగోలు సమీపంలోని త్రోవగుంట ఎస్సీ కాలనీకి చెందిన రాయపాటి ప్రకాష్ (31) మృతి చెందాడు. తెనాలి రైల్వే స్టేషన్ కి డెకరేషన్ పనుల నిమిత్తం కూలిగా వెళ్లిన ప్రకాష్ మార్టూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో త్రోవగుంట ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అంగన్వాడీలకు దసరా సెలవులు



అమరావతి బ్యూరో సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): అంగన్వాడీ సెంటర్లకు దసరా పండుగ సందర్భంగా సెలవులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ లేఖ రాశారు. దసరా ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు దసరా సెలవులు ఇప్పటికే ప్రకటించారని తెలిపారు. పండుగ కారణంగా అంగన్వాడీ సెంటర్ల ప్రీ స్కూల్స్‌కు పిల్లల హాజరు శాతం తగ్గిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అంగన్వాడీ సెంటర్లకు ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకూ దసరా సెలవులు ప్రకటించారని, అదే సమయంలో లబ్ధిదారులకు టేక్ హోం రేషన్ (టిహెచ్ఆర్)ఓ పంపిణీ చేయాలని సర్క్యులర్ జారీ చేశారన్నారు. రాష్ట్రంలో కూడా తెలంగాణలో ఇచ్చిన విధంగా అంగన్వాడీ సెంటర్లకు దసరా సెలవులు వెంటనే ప్రకటించాలని కోరారు.

# చౌక బంగారం ఆశ చూపి డబ్బులు దోచేస్తారు

## నెల్లూరులో 'ట్రాప్' ముఠా ఆగడాలు
## మీడియేటర్లతో వల.. మాయ మాటలతో
## ఓ ఇంటికి తీసుకెళ్లి దాడులు
## రెండు నెలల్లో పది దోపిడీలు



నెల్లూరు, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): 'హాయ్.. సార్!! మీరు చౌకగా బంగారం కావాలా?. మార్కెట్ ధర కంటే బాగా తగ్గించి ఇస్తాం. విదేశాల నుంచి మేలిమి బంగారం తెప్పిస్తాం. వాటికి బిల్లులు ఉండవు. అందుకే అంత తక్కువ ధరకు అమ్ముతున్నాం. మంచి అవకాశం!.' అంటూ ఆ ట్రాప్ గ్యాంగ్ ముఠా సభ్యులు మాయ మాటలు చెబుతారు. వారి వలలో పడ్డారా!? ఇక అంతే!. దౌర్జన్యంగా డబ్బు లాగేస్తారు. ఈ ముఠా ఆగడాలు నెల్లూరు జిల్లాలో ఇటీవల పెచ్చుమీరాయి. గతంలో కావలి కేంద్రంగా నడిచిన ఆ ముఠా దందా ఇప్పుడు నెల్లూరు విస్తరించింది. గడిచిన రెండు నెలల కాలంలో నెల్లూరులో వీరి వలలో 10మంది వరకూ పడినట్లు సమాచారం. తిరుపతికి చెందిన డాక్టర్ ఫిర్యాదుతో తాజాగా నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఆ ముఠాపై కేసు నమోదు చేశారు. తిరుపతికి చెందిన ఆ డాక్టర్ ఆ గ్యాంగ్ మీడియేటర్ మాటలు నమ్మి తక్కువ ధరకు బంగారాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధపడ్డారు. గత నెలలో రూ. 14.50 లక్షలతో నెల్లూరుకు వచ్చి ట్రాప్ గ్యాంగ్‌కు చిక్కారు. ఆ ముఠా సభ్యులు డాక్టర్‌ను ఓ ఇంటిలోకి తీసుకెళ్లి ఆయన తెచ్చిన డబ్బు లాక్కుని బంగారం ఇవ్వకుండా బయటకు గెంటేశారు. ఈ విషయాన్ని సదరు డాక్టర్ నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావుకు చెప్పగా, ఆయన ఓ టీంతో రహస్యంగా ట్రాప్ గ్యాంగ్ ఆగడాలపై విచారణ చేసినట్లు సమాచారం. నెల్లూరు కొత్తకాలువ సెంటర్ వద్ద ఒంగోలుకు చెందిన ఓ వ్యక్తి, మహిళ భార్యాభర్తలమని చెప్పి రెండు నెలల క్రితం ఇంటిని అద్దెకు తీసుకున్నారు. వీరు ట్రాప్ గ్యాంగ్‌లో సభ్యులు. కావలికి చెందిన ఓ వ్యక్తి ఈ గ్యాంగ్‌కు లీడర్ కాగా, వెంకటేశ్వరపురానికి చెందిన బావ, బామ్మర్దులు కీలక సభ్యులు. వీరు మీడియేటర్లను పెట్టుకుని ట్రాప్ చేస్తారు. వలలో పడ్డవాళ్లని ఆ మీడియేటర్లు కొత్త కాలువ సెంటర్‌కు తీసుకురాగానే ఇక మిగిలిన కథంతా గ్యాంగ్ ప్రధాన సభ్యులు చూసుకుంటారు. బంగారం కొనుగోలుకు డబ్బుతో వచ్చిన వారిని అద్దెకు తీసుకున్న ఇంటికి తీసుకెళ్లి భయపెడతారు. ఎదురు తిరిగితే కొడతారు. డబ్బు లాక్కుని బయటకు గెంటేస్తారు. రెండు నెలల నుంచి సుమారు పది మంది వీరి చేతిలో మోసపోయినట్లు, భయంతోనే పోలీసులకు ఫిర్యాదు చేయనట్లు తెలుస్తోంది. ఈ మోసాల విలువ రూ.కోట్లలోనే ఉ ంటుందని సమాచారం. గతేడాది ముత్తుకూరు మండలం జెన్‌కో రోడ్డులో ఇదే తరహా ట్రాప్‌లో ఉన్న నిందితులే ఇప్పుడు నెల్లూరులో పాగా వేశారని, గూడూరు, సూళ్లూరుపేటల్లో కూడా వీరి దందాలు నడుస్తున్నాయని తెలుస్తోంది.

# భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా గోదావరి



భద్రాచలం సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో ఉభయ తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఉదయం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు చేరుకున్న గోదావరి, శనివారం ఉదయం 9 గంటలకు 46.60 అడుగులకు పెరిగింది. 48 అడుగులకు చేరుకుంటే అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. గోదావరి పెరగడంతో భద్రాచలం నుండి చర్ల వెళ్లే ప్రధాన రహదారి బుర్ర వేముల, తూరుబాక వద్ద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

# మమ్మల్ని వెలి వేశారు..



## పెన్నాడ గ్రామానికి చెందిన 28 మంది ఆవేదన
## పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా

పాలకోడేరు : సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): తమ కులానికి చెందిన పెద్దలు తమను వెలి వేశారంటూ పెన్నాడ గ్రామానికి చెందిన కొంతమంది పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సుమారు 28 మందిని కులం నుంచి వెలి వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శెట్టిబలిజ పెద్దలు దొమ్మేటి వేణుగోపాలం, పంపన వెంకటేశ్వరరావు, పాల శేషు, గుత్తుల కొండలరావు, జక్కంశెట్టి బాలమురళీకృష్ణ, చింతపల్లి రామకృష్ణ మాట వినడం లేదంటూ మూడేళ్ల క్రితం కొంత మందిని, ఏడాది క్రితం మరి కొంతమందిని, ఏడు నెలల క్రితం కొంతమందిని మొత్తం 28 మందిని కులం నుంచి వెలి వేశారు. ప్రేమ పెళ్లి విషయంలోనూ, స్థలం అమ్మకం విషయంలోనూ, డ్రెయినేజీ నిర్మాణ విషయంలోనూ ఇలా మమ్మల్ని బహిష్కరించినట్లు దొంగ నాగలక్ష్మి, దొమ్మేటి వెంకటేశ్వరరావు, పి.సురేష్, గుత్తుల నాగరాజు, జక్కంశెట్టి సత్య నాగరాజు, సిహెచ్.సుబ్రహ్మణ్యం, చింతపల్లి శివప్రసాద్, గుత్తుల శ్రీనివాస్, చీరబోయిన శ్రీనివాసరావు, బొక్కా రమేష్, పంపన రవి తెలిపారు. అప్పటి నుంచి శుభకార్యాలకు పిలవడం లేదని, ఇళ్లకు వచ్చిన చుట్టాలను కూడా అవమానిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ వద్ద ఆందోళన చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న భీమవరం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్, పాలకోడేరు ఎస్ఐ రవివర్మ, పంచాయతీ కార్యదర్శి కె.వెంకటరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాఘవ రాజు, విఆర్ఓ సుబ్రహ్మణ్యం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బాధితులను విచారించారు. అయితే అవతలి వారు అందుబాటులో లేకపోవడంతో విచారణ రేపటికి వాయిదా వేశారు.

# రెండుచోట్ల బంగారు పుస్తెల తాళ్లు చోరీ




పాతపట్నం, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): పాసిగంగుపేట, చంద్రయ్యపేట గ్రామాల్లో గురువారం రాత్రి సుమారు 12.30 గంటల సమయంలో చోటుచేసు కొన్న చోరీలో బంగారు పుస్తెలు తాళ్లు దొంగతనానికి గురైనట్టు ఎస్ఐ కె.మధుసూధనరావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఇళ్లల్లో నిద్రించి ఉండగ పాసిగంగుపేట గ్రామానికి చెందిన గంగు లక్ష్మి మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడు చోరీచేశారు. అలాగే చంద్రయ్యపేట గ్రామంలో ఇంట్లో నిద్రించి ఉన్న మొర్రి పద్మావతి మెడలో నుంచి రెండుతులాల పుస్తెలతాడు దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్టు ఎస్ఐ తెలిపారు. దసరా సెలవుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇస్తే.. ఆయా ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరైనా అనుమానాస్పందంగా తారాసపడితే సమాచారం ఇవ్వాలన్నారు.

# ఇంటికొకరు..! విజృంభిస్తున్న విష జ్వరాలు

## డెంగీతో గోనెగండ్లలో బాలుడు మృతి




కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): ఉమ్మడి కర్నూలు జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్‌తో ప్రతి ఒక్కరూ బాధపడుతు న్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వారం రోజుల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు భారీగా కేసులు పెరుగుతున్నాయి. కర్నూలు, నంద్యాల, ఆదోని జీజీహెచ్‌ల్లో, ఎమ్మిగనూరు, బనగానపల్లె, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒపి రోగుల సంఖ్య గణనీయంగా పెరిగాయి. ఈ ఒపి కేసుల్లో 60 శాతం వైరల్ ఫీవర్స్ నమోదవుతున్నాయి. జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పులకు, గొంతునొప్పి లక్షణాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారు. గత నెలతో పోలిస్తే వైరల్ ఫీవర్ కేసులు ఈనెల అధికంగా వస్తున్నాయి. ఇంట్లో ఒకరు తర్వాత మరొకరు విషజ్వరాలతో అల్లాడిపోతున్నారు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో నీరసించి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. జ్వరం తగ్గినా ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గు మాత్రమే తగ్గడం లేదని రోగులు మళ్లీ మళ్లీ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. కర్నూలు, నంద్యాల, ఆదోని జీజీహెచ్‌లు, డోన్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని పీహెచ్‌సీ, సిహెచ్‌సిలు ప్రైవేటు ఆసుపత్రులు, రోగులతో కిటకిటలాడుతున్నాయి. కర్నూలు జీజీహెచ్‌లో ప్రతిరోజు ఒపికి 2700 మంది రోగులు వచ్చేవారు. పది రోజులుగా ఈ సంఖ్య పెరిగింది. ప్రతి రోజూ ఒపికి వచ్చే రోగుల సంఖ్య మూడు వేలు దాటుతోంది. వీరిలో ప్రతి రోజూ 200 మంది దాకా అడ్మిషన్ పొందుతున్నారు. ఇందులో 70 శాతం వైరల్‌ఫీవర్ కేసులు ఉండటం కలవరపెడుతోంది. నంద్యాల జీజీహెచ్‌లో కూడా ఒపి రోగుల సంఖ్య 1300 నుంచి 1500 దాకా నమోదవుతున్నాయి. ఇక ఆదోని ఆసుపత్రిలో రోజు వారి ఒపి 800 దాటుతోంది. విషజ్వరాలు పెరగడంతో కర్నూలు జీజీహెచ్‌లో పరీక్షల కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం కర్నూలు జిల్లాలో 2024లో 225 డెంగీ కేసులు నమోదు కాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 203 కేసులు నమోదయ్యాయి. సస్పెక్టెడ్ కేసులు 2024లో 1285 కేసులు రాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 2224 కేసులు వచ్చాయి. మలేరియా కేసులు 2024లో 17 రాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ తొమ్మిది కేసులు నమోదయ్యాయి. చికెన్ గున్యా కేసులు 2024లో 10 నమోదుకాగా ఈ ఏడాది ఇప్పటి వరకూ 11 కేసులు నమోదయ్యాయి. ఎలీసా టెస్టుల ద్వారా పాజిటివ్ వచ్చిన మాత్రమే అధికారులు డెంగీ కేసులుగా పరిగణిస్తున్నారు. అనధికారికంగా ఈ ఏడాది నమోదైన డెంగీ కేసులు వేలల్లో ఉన్నట్లు అంచనా. నంద్యాల జిల్లాలో 95 డెంగీ కేసులను గుర్తించారు. మలేరియా కేసులు 12గా గుర్తించారు. బేతంచెర్ల, నందికొట్కూరు, డోన్, నంద్యాల ప్రాంతాల్లో డెంగీ వ్యాధిగ్రస్థుల సంఖ్య అధికంగా ఉంది. గోనెగండ్ల ఎస్సీ కాలనీలో గత వారం రోజుల క్రితం డెంగీ బారిన పడిన నరహరి (2) కోలుకోలేక కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో మృతి చెందాడు.

# ఘోర ప్రమాదం.. ముగ్గురు మృతి




హైదరాబాద్ సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కందుకూరు వద్ద డీసీఎం మిల్లర్‌ను ఆటో ఢకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు యాచారం మండలం కురుమిద్దకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. సత్తెమ్మ(50), శ్రీనివాస్935), శ్రీధర్(25) గా గుర్తించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉప్పొంగిన మూసీ..ఎంజీబీఎస్ జలదిగ్బంధం



హైదరాబాద్ సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): హైదరాబాద్ నగరం మధ్యలో మూసీ ఉద్ధతంగా ప్రవహిస్తోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత చాదర్‌ఘాట్ లోలెవల్ వంతెన పైనుంచి ఆరు అడుగుల మేర, మూసారాంబాగ్ వంతెనపై నుంచి 10 అడుగుల మేర వరద ప్రవహించింది. ఎంజీబీఎస్‌లోకి వెళ్లే రెండు బ్రిడ్జిలు నీట మునిగాయి. మూసీ వరద బస్టాండ్‌లోకి చేరింది. వేల మంది ప్రయాణికులు బస్టాండ్‌లో చిక్కుకుపోయారు. ప్రయాణికులను సురక్షితంగా బయటికి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి పోలీసు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. పరిస్థితిని స్వయంగా అర్ధరాత్రి సమీక్షించారు.

మూసీ అంతకంతకు పెరగడంతో పరీవాహక కాలనీల్లో జనాలు అర్ధరాత్రి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్(గండిపేట) నిండుకుండలా ఉన్నాయి. గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు ఎగువన కురిసిన వర్షాలతో జంట జలాశయాల్లోకి ప్రవాహం పెరిగింది. దీంతో 13,500 క్యూసెక్యుల నీటిని దిగువకు వదిలారు. ఎగువ నుంచి ప్రవాహం పెరగడంతో రాత్రి 8 గంటల తర్వాత 35 వేల క్యూసెక్కుల నీటిని వదలడంతో మూసీ పొడవునా భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల కాలంలో ఇంత ప్రవాహం మూసీలో ఎప్పుడూ లేదు. ముసారాంబాగ్ బ్రిడ్జి వద్ద పురోగతిలో ఉన్న పైవంతెన నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది.

# కుమ్మరిగుట్టపై పెద్దపులి సంచారం..



%హైదరాబాద్: సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం పరిధిలోని కుమ్మరి గుట్టపై పెద్దపులి కనిపించిందని దేశ్‌ముఖ్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి దుర్గం ఐలయ్య తెలిపారు. ఐలయ్య తన గొర్రెల మందను మేపుట కోసం బాటసింగారం పరిధిలోని కుమ్మరి గుట్టకు తోలుకెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ముసురు వర్షం కురుస్తుండగా మందలోని ఓ పొట్టేలుపై పెద్దపులి దాడి చేసి లాక్కెళ్తుందని చెప్పాడు. %వెంటనే కేకలు వేశానని తన వెంట ఉన్న కుక్కలు మొరగడంతో గొర్రెను విడిచి అక్కడి నుంచి గుట్టలోకి వెళ్లిందన్నాడు. భయంతో వెంటనే అక్కడి నుంచి గొర్రెలను తోలుకుని గుట్ట కిందికి వచ్చేశానని ఆయన పేర్కొన్నారు. కచ్చితంగా అది పెద్దపులి అని ఆయన చెప్పారు. పలు గ్రామాలకు సమీపంలో ఉన్న ఈ గుట్టపై పెద్దపులి కనిపించిందన్న ప్రచారంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నారు.

# డీఎస్సీ 2024
# స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల ఆందోళన



%హైదరాబాద్, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): డీఎస్సీ-2024 స్పోర్ట్స్ కోటాకు సంబంధించిన సర్టిఫికెట్ల రీ-వెరిఫికేషన్ ఫలితాలు వెల్లడించడంలో జాప్యం జరుగుతోందంటూ అభ్యర్థులు ప్రజాభవన్‌లోని ప్రజావాణి వేదిక ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డికి తమ సమస్యను వివరించారు. డీఎస్సీలో 2% స్పోర్ట్స్ కోటా కింద 96 టీచర్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు 393 మంది క్రీడాకారులు క్వాలిఫై కాగా, అధికారులు 33 మందిని మాత్రమే ఎంపిక చేసి పోస్టింగులు ఇచ్చారని అభ్యర్థులు ఆరోపించారు. ఈ ఎంపిక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, జాతీయ స్థాయి క్రీడాకారులైన తమను పక్కన పెట్టి, జిల్లా స్థాయి క్రీడాకారులను ఎంపిక చేశారని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయమై అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా, రీ-వెరిఫికేషన్ చేయాలని ఆదేశించింది. దీంతో గత నవంబర్‌లో సర్టిఫికెట్ల రీ-వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ, ఇంతవరకు ఫలితాలను వెల్లడించకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితాలను వెంటనే వెల్లడించి, క్రీడల్లో మెరిట్ ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు.

# ఎలుగుబంటి దాడిలో దంపతుల మృతి



సిర్పూర్(టి), సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): ఎలుగుబంటి దాడి చేయడంతో పశువుల కాపర్లయిన దంపతులు మృతి చెందిన ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగింది. సిర్పూర్ (టి) మండలం, అచ్చెల్లి గ్రామానికి చెందిన దూలం శేఖర్ (45), దూలం సుశీల (38) దంపతులు పశువులను మేపడానికి పెద్దబండ అటవీ ప్రాంతానికి వెళ్లారు. సాయంత్రానికి పశువులు ఇంటికి చేరుకున్నా తమ తల్లిదండ్రులు రాకపోవడంతో ఆందోళనకు గురైన వారి పిల్లలు ఈ విషయాన్ని తమ బంధువులకు చెప్పారు. వారు శేఖర్‌కు పలుమార్లు ఫోను చేసినా ఎత్తకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సీఐ సంతోష్, ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టిన పోలీసులు రాత్రి 12 గంటల సమయంలో సెల్‌ఫోన్ సిగ్నల్ల ఆధారంగా ఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పడి ఉన్న మృతదేహాలను గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాలను సిర్పూర్(టి) ఆసుపత్రి మార్చురీకి తరలించారు. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదోద్దీన్, డీఎఫవో సుశాంత్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎలుగుబంటి దాడి చేసినట్లుగా ధ్రువీకరించారు. విషయాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు రూ.20 లక్షల పరిహారం అందజేస్తామని ఎఫ్‌డీవో సుశాంత్ భరోసా ఇచ్చారు.

# ఇద్దరు పిల్లలను చంపింది కన్నతల్లే!



**9 నెలల క్రితం చిన్న కుమారుడిని సంపులో వేసి.. ఇప్పుడు పెద్ద కుమారుడి మెడకు తాడు బిగించి హత్య**

**మహబూబాబాద్ జిల్లా నారాయణపురంలో చిన్నారుల హత్యాయత్నం, హత్యకేసుల్లో వీడిన మిస్టరీ**

కేసముద్రం, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): పిల్లలకు చిన్నదెబ్బ తగిలితేనే తల్లి ప్రాణం విలవిల్లాడుతుంది. అలాంటిది కన్న తల్లే కర్కశంగా పిల్లలను చంపేసింది. అదేమీ తెలియనట్టు నటించింది. కానీ చివరికి విషయం బయటపడి కటకటాల పాలైంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో గురువారం జరిగిన మనీశ్‌కుమార్ (5) హత్య మిస్టరీ వీడింది. ఈ బాలుడినే కాదు తొమ్మిది నెలల క్రితం తన మరో కుమారుడిని కూడా కన్నతల్లి శిరీషనే హత్య చేసినట్టు బయటపడింది. శుక్రవారం మహబూబాబాద్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేటకు చెందిన శిరీష, నారాయణపురానికి చెందిన పందుల ఉపేందర్ ఏడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు కుమారులు మనీశ్‌కుమార్ (5), మోక్షిత్, నిహాల్ (చనిపోయేనాటికి- ఏడాదిన్నర) ఉన్నారు. ఉపేందర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. కొంతకాలం నుంచి వారి దాంపత్యంలో పొరపొచ్చాలు వచ్చాయి. ఉపేందర్‌కు వివాహేతర సంబంధాలు ఉన్నాయని, తనను పట్టించుకోవడం లేదని, పిల్లలను తన వద్దకు రానీయకుండా అత్తామామల వద్దే ఉంచుతున్నాడని శిరీష భావించింది. ఆ ఆందోళనతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. తాను చనిపోతే పిల్లలు ఆగమైపోతారని, ముందుగా వారిని చంపాలని అనుకుంది. ఈ ఏడాది జనవరి మొదటి వారంలో చిన్న కుమారుడు నిహాల్‌ను ఇంటి ఆవరణలోని నీటి సంపులో పడేసి బయటికి వెళ్లింది. కానీ నానమ్మ మంగమ్మ గమనించి బయటికి తీసింది. కానీ శిరీష అదే నెల 15న నిహాల్‌ను మరోసారి నీటి సంపులో పడేయగా ప్రాణాలు కోల్పోయాడు. అది ప్రమాదవశాత్తు జరిగిందని అంతా భావించారు. ఇక జూలై 30న రాత్రి పెద్దకుమారుడు మనీశ్‌కుమార్ మెడపై కత్తితో దాడి చేసింది. ఏమీ తెలియనట్టుగా ఉండిపోయింది. కానీ మనీశ్ ప్రాణాలతో బయటపడ్డాడు. మళ్లీ ఈ నెల 24న (బుధవారం) రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో మనీశ్ మెడకు నైలాన్ తాడు బిగించి చంపేసి.. ఏమీ తెలియనట్టు ఉండిపోయింది.

# దొంగ సభ్యత్వాలతో గెలిచేందుకు కుట్ర..



హైదరాబాద్: సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): దొంగ సభ్యత్వాలతో తెలుగు సినీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్(లో ఎన్నికల్లో గెలిచేందుకు కొందరు పన్నుతున్న కుట్రలను అడ్డుకుని ఈనెల 28న జరుగనున్న ఎన్నికలను వాయిదా వేయాలని తెలంగాణ సినిమా వేదిక సభ్యులు కోరారు. ఈ మేరకు సినిమా వేదిక సభ్యులు పలువురు రాష్ట్ర కార్మికశాఖ అదనపు కమిషనర్ డా. ఇ. గంగాధర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సినిమా వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సలహాదారు తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి, అధ్యక్షులు లారా, కార్యదర్శి మోహన్ బైరాగిలు మాట్లాడుతూ తెలుగు డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్‌లో వెల్లంకి శ్రీనివాస్, కెడి రాజు, నర్సింహారెడ్డి ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోతుందన్నారు. ఈ ముగ్గురు సభ్యత్వం పేరిట సేకరించిన డబ్బుల లెక్కలు తేలిన తర్వాత, దొంగ సభ్యత్వాలను తొలగించిన పిదప ఎన్నికలు నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్‌ను కోరినట్లు వివరించారు.

గత పది సంవత్సరాలుగా యూనియన్‌లో సభ్యత్వాల డబ్బు ఎంత వచ్చింది. రెన్యూవల్స్ డబ్బులు వాటి వివరాలు, వసూళ్లు చేసినవి ఎంత, వాటి వివరాలు ఇప్పటికి చెప్పడంలేదన్నారు. తమ వెనుక గంజాయి బ్యాచ్ ఉందని బెదిరిస్తున్నారని ఆరోపించారు.

# మార్చి 31లోగా మెట్రో యాజమాన్య బదిలీ!



హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 27 (సందేశం టైమ్స్): హైదరాబాద్ మెట్రోలో తన వాటాల ఉపసంహరణ ఈ ఆర్థిక సంవత్సరం చివరికల్లా పూర్తవుతుందని లార్సన్ అండ్ టర్బో కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజికి సమాచారం ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ)ని స్వాధీనం చేసుకోనుందని వెల్లడించింది. ప్రస్తుత అప్పులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, ఎల్ అండ్ టీ వాటాలను అంగీకరించిన రేటుకు తీసుకుంటోందని తెలిపింది. ఎల్ అండ్ టీ ప్రకటనతో మెట్రో యాజమాన్య బదిలీ మార్చి 31లోగా పూర్తవుతుందని భావించాల్సి వస్తుంది.




# క్రీడావార్తలు




# భారత్ సూపర్, సూపర్ ఓవర్‌లో శ్రీలంక ఓటమి




దుబాయ్: ఆసియాకప్ సూపర్-4లో నామమాత్రపు మ్యాచే అయినా భారత్-శ్రీలంక మ్యాచ్ అభిమానులను ఉ ర్రూతలూగించింది. అయితే 203 పరుగుల ఛేదనలో లంక ఓపెనర్ నిస్సాంక (58 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లతో 107) సెంచరీతో గెలుపు దిశగా తీసుకెళ్లినా.. చివరి ఓవర్‌లో తడబాటుతో మ్యాచ్‌ను టై చేసుకుంది. ఇక సూపర్ ఓవర్‌లో లంక ఐదు బంతుల్లో 2/2 స్కోరుతో నిలువగా, భారత్ తొలి బంతికే మూడు రన్స్ చేసి అద్భుత విజయాన్నందుకుంది. ఆదివారం పాక్‌తో సూర్య సేన ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 61), తిలక్ (34 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 49 నాటౌట్), శాంసన్ (23 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 39) వేగంగా ఆడారు. ఆ తర్వాత భారీ ఛేదనలో శ్రీలంక 20 ఓవర్లలో 5 వికెట్లకు 202 పరుగులే చేయడంతో మ్యాచ్ టై అయింది. కుశాల్ పెరీరా (32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 58) సహకరించాడు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ మెండిస్ డకౌటైనా.. మరో ఓపెనర్ నిస్సాంక జోరుకు జట్టు తొలి 10 ఓవర్లలోనే 114/1 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. అలాగే పెరీరాతో కలిసి రెండో వికెట్‌కు 70 బంతుల్లో 127 పరుగులు జత చేశాడు. ఆఖరి ఓవర్‌లో 12 రన్స్ కావాల్సిన వేళ తొలి బంతికే నిస్సాంక అవుట్ కావడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. ఇక చివరి బంతికి మూడు రన్స్ చేయాల్సిన వేళ లంక 2 పరుగులే తీయడంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. నిస్సాంకకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

కలిసికట్టుగా..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఎప్పటిలాగే ఓపెనర్ అభిషేక్ మెరుపు ఆరంభాన్ని అందించగా, మిడిలార్డర్‌లో అక్షర్-శాంసన్ జోడీ భారీ స్కోరుకు సహకరించారు. మరో ఓపెనర్ గిల్ (4) రెండో ఓవర్‌లోనే వెనుదిరిగినా.. అభిషేక్ దూకుడు ఆగలేదు. ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా లంక బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఐదో ఓవర్‌లో 6,4,4తో 15 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లో మరో రెండు ఫోర్లతో 22 బంతుల్లోనే వరుసగా మూడో అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో పవర్‌ప్లేలోనే జట్టు స్కోరు 71/1కి చేరుకుంది. కెప్టెన్ సూర్య (12) మాత్రం మరోసారి విఫలమై స్పిన్నర్ హసరంగకు చిక్కడంతో రెండో వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం తిలక్-శాంసన్ జోడీ రన్‌రేట్ తగ్గకుండా ఆడింది. ముఖ్యంగా శాంసన్ స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిస్తూ 3 సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. నాలుగో వికెట్‌కు 66 రన్స్ జోడించాక 16వ ఓవర్‌లో శాంసన్ అవుటయ్యాడు. ఆ వెంటనే హార్దిక్ (2) నిరాశపర్చగా డెత్ ఓవర్లలో తిలక్-అక్షర్ (21 నాటౌట్) జోడీ జోరు కొనసాగించింది. చివరి బంతికి అక్షర్ సిక్సర్‌తో స్కోరు 200 దాటింది.

స్కోరుబోర్డుజి

భారత్: అభిషేక్ (సి) మెండిస్ (బి) అసలంక 61, గిల్ (సి అండ్ బి) తీక్షణ 4, సూర్యకుమార్ (ఎల్బీ) హసరంగ 12, తిలక్ (నాటౌట్) 49, శాంసన్ (సి) అసలంక (బి) షనక 39, హార్దిక్ (సి అండ్ బి) చమీర 2, అక్షర్ (నాటౌట్) 21, ఎక్స్‌ట్రాలు: 14బీ మొత్తం: 20 ఓవర్లలో 202/5బీ వికెట్ల పతనం: 1-15, 2-74, 3-92, 4-158, 5-162బీ బౌలింగ్: తుషార 4-0-43-0, తీక్షణ 4-0-36-1, చమీర 4-0-40-1, హసరంగ 4-0-37-1, షనక 2-0-23-1, అసలంక 2-0-18-1.

శ్రీలంక: నిస్సాంక (సి) వరుణ్ (బి) హర్షిత్ 107, కుశాల్ మెండిస్ (సి) గిల్ (బి) హార్దిక్ 0, పెరీరా (స్టంప్డ్) శాంసన్ (బి) వరుణ్ 58, అసలంక (సి) గిల్ (బి) కుల్దీప్ 5, మెండిస్ (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 3, షనక (నాటౌట్) 22, జనిత్ (నాటౌట్) 2, ఎక్స్‌ట్రాలు: 5బీ మొత్తం: 20 ఓవర్లలో 202/5బీ వికెట్ల పతనం: 1-7, 2-134, 3-157, 4-163, 5-191బీ బౌలింగ్: హార్దిక్ 1-0-7-1, అర్ష్‌దీప్ 4-0-46-1, హర్షిత్ 4-0-54-1, అక్షర్ 3-0-32-0, కుల్దీప్ 4-0-31-1, వరుణ్ 4-0-31-1.

## పొలిటికల్ కామెంట్స్..

## సూర్యకుమార్ యాదవ్, పాక్ బౌలర్ రవూఫ్‌పై ఐసీసీ జరిమానా



ఇంటర్నెట్ డెస్క్: పాక్‌తో మ్యాచ్ అనంతరం పొలిటికల్ కామెంట్స్ చేసిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై ఐసీసీ జరిమానా విధించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అతడి మ్యాచ్ ఫీజులో 30 శాతం ఫైన్ కింద చెల్లించాలని ఐసీసీ పేర్కొంది. ఆసియా కప్‌లో భాగంగా పాక్‌తో తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మ్యాచ్ అనంతరం మీడియాతో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ మాట్లాడుతూ ఈ విజయాన్ని భారత సాయుధ దళాలకు అంకితమిస్తున్నామని అన్నారు. పహల్గాం దాడుల బాధితులకు కూడా సంఘీభావం తెలిపారు %ఈ ప్రకటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి ఫిర్యాదు చేసింది. ఇటీవల ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఆధ్వర్యంలో ఈ విషయమై విచారణ కూడా జరిగింది. అయితే, తానేమీ తప్పు చేయలేదని సూర్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేయలేదు. కానీ తదుపరి మ్యాచ్‌ల్లో ఎలాంటి రాజకీయ కామెంట్స్ చేయొద్దని ఐసీసీ అతడికి స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఇక ఈ విషయమైన పత్రికా ప్రకటన కూడా విడుదల చేస్తామని ఐసీసీ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే, ఫైనల్స్ తరువాతే ఈ ప్రకటన ఉంటుందని కూడా పేర్కొన్నాయి . అయితే, ఈ నిర్ణయంపై బీసీసీఐ అప్పీల్ చేసింది.ఇదిలా ఉంటే.. పాక్ ఫాస్ట్ బౌలర్ హారీస్ రవూఫ్‌పై కూడా ఐసీసీ జరిమానా విధించింది. ఆసియా కప్ సూపర్ 4 మ్యాచ్‌లో దురుసుతగా ప్రవర్తించినందుకు అతడి మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానాగా చెల్లించాలని ఆదేశించింది. మరో పాక్ క్రికెటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్‌ను మాత్రం వార్నింగ్ ఇచ్చి విడిచిపెట్టింది. అతడిపై ఎలాంటి ఫైన్ విధించలేదు. గన్ షాట్ ఇస్తున్నట్టు సైగలు చేసిన ఫలితంగా ఈ ఫైన్ విధించింది. అయితే, తామేమీ తప్పు చేయలేదని రవూఫ్, ఫర్హాన్ కూడా విచారణ సందర్భంగా పేర్కొన్నారు%ప్రభుత్వం భారత్, పాక్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్‌తో తొలి మ్యాచ్‌లో టీమిండియా క్రీడాకారులు పాక్ జట్టు సభ్యులకు కరచాలనం చేయకుండా సైలెంట్ బాయ్‌కాట్ చేసిన విషయం తెలిసిందే.


## పారా పండుగ




న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సకు శనివారం ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో తెరలేవనుంది. వచ్చే నెల ఐదు వరకు జరిగే ఈ ప్రతిష్ఠాత్మక పోటీలలో ప్రపంచ మేటి పారా అథ్లెట్లు బరిలో దిగుతున్నారు. 100 దేశాల నుంచి మొత్తం 1500 మందికిపైగా పారా అథ్లెట్లు 186 పతక (101 పురుషులు, 84 మహిళలు, ఒక మిక్స్‌డ్ విభాగం) ఈవెంట్లలో తలపడుతున్నారు. ఇక.. 76 మంది బృందంతో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఆతిథ్య భారత్ పతకాల పట్టికలో టాప్-5లో ఉండడమే లక్ష్యంగా నిర్దేశించుకుంది. కిందటిసారి (17 పతకాలు) మించి..ఈసారి 20 మెడల్స్ దక్కించుకోవాలని మనోళ్లు పట్టుదలగా ఉన్నారు. తెలంగాణకు చెందిన డిఫెండింగ్ చాంపియన్ దీప్తి జీవాంజి (మహిళల 400 మీటర్లు) టైటిల్ నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉండగా.. పురుషుల 400 మీటర్లలో తెలంగాణకే చెందిన బానోతు అకీరా నందన్ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఆంధ్ర అథ్లెట్, అనకాపల్లికి చెందిన రొంగలి రవి షాట్‌పుట్‌లో తలపడనున్నాడు. మిగతా స్టార్ అథ్లెట్లలో సుమిత్ అంటిల్, సుందర్‌సింగ్ (జావెలిన్ త్రో), ప్రవీణ్ (హైజంప్), సుమిత్, ఎక్తాభ్యాన్ (మహిళల క్లబ్ త్రో), సిమ్రన్ శర్మ (మహిళల 200 మీ.) తదితరులు భారత్ నుంచి ప్రధాన ఆకర్షణ కానున్నారు.

ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ నుంచి వైదొలగుతున్నట్టు పాకిస్థాన్ శుక్రవారం ప్రకటించింది. భారత్‌తో పెరుగుతున్న ఉద్రిక్తల నేపథ్యంలో తమ ప్రభుత్వ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పాక్ జాతీయ పారా ఒలింపిక్ కమిటీ వివరించింది.

## క్రికెటర్లే నాకు స్ఫూర్తి బోల్ట్



ముంబై: ట్రాక్‌లో తాను విశేషంగా రాణించడానికి క్రికెటర్లే ప్రేరణగా నిలిచారని దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తెలిపాడు. 'నేను క్రికెట్ అభిమానిని. క్రికెటర్ల ప్రతిభ, కష్టపడి వారు కెరీర్‌లను తీర్చిదిద్దుకున్న తీరు, ఎదిగిన వైనం.. నిశితంగా గమనించా. అందుకే క్రికెటర్లు నాకు స్ఫూర్తి' అని శుక్రవారం ఇక్కడ ఓ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా బోల్ట్ అన్నాడు.

## అలా ఆడడం మాకు కీలకం




బెంగళూరు: వన్డే వరల్డ్ కప్‌లో తమపై భారీగా అంచనాలుంటాయని భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉ ండడమే టోర్నీలో ముఖ్యమని పేర్కొంది. ప్రతిష్ఠాత్మక మహిళల వన్డే ప్రపంచ కప్ ఈనెల 30న భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఎనిమిది జట్ల కెప్టెన్లు శుక్రవారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్మన్ మాట్లాడుతూ.. '12 ఏళ్ల తర్వాత స్వదేశంలో మెగా టోర్నమెంట్ జరగడం అద్భుతంగా ఉంది. సొంత గడ్డపై జరుగుతుండడంతో జట్టుపై సహజంగానే ఫ్యాన్స్ అంచనాలు భారీగా ఉంటాయి. అయితే ఒత్తిడికి గురికాకుండా మ్యాచ్‌లో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తూ ఆడడం చాలా కీలకం' అని హర్మన్ వివరించింది. 30న గువాహటిలో జరిగే టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో శ్రీలంకతో భారత్ తలపడనుంది. అక్టోబరు 5న కొలంబోలో పాకిస్థాన్‌ను టీమిండియా ఢీకొననుంది. ఆ మ్యాచ్‌పై హర్మన్ మాట్లాడుతూ..పాకిస్థాన్‌తో పోరుపై దృష్టి సారిస్తామే తప్ప..ఆ మ్యాచ్ చుట్టూ జరిగే రాజకీయ అంశాలతో తమకు సంబంధంలేదని స్పష్టంజేసింది. ఇక, భారత్‌ను వారి గడ్డపై ఓడించడం కష్టమని ఆస్ట్రేలియా సారథి అలీసా హీలీ చెప్పింది. కాగా, భయంలేని క్రికెట్ ఆడతామని న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ ప్రకటించింది.

## రాహుల్ సుదర్శన్ శతకాలు



లఖ్‌నవూ: ఆస్ట్రేలియా 'ఎ' జట్టుతో జరిగిన రెండో అనధికార టెస్టులో భారత్ 'ఎ' 5 వికెట్ల తేడాతో నెగ్గింది. కేఎల్ రాహుల్ (176 నాటౌట్), సాయి సుదర్శన్ (100) శతకాలతో రాణించారు. ఈ ఫలితంతో సిరీసను సైతం 1-0తో భారత్ దక్కించుకుంది. 412 పరుగుల భారీ ఛేదన కోసం బరిలోకి దిగిన భారత్ 'ఎ' ఆఖరిదైన నాలుగో రోజు శుక్రవారం 5 వికెట్లకు 413 పరుగులు చేసి నెగ్గింది. దేశవాళీ క్రికెట్‌లో ఇది ఆరో అతిపెద్ద విజయం. కెప్టెన్ జురెల్ (56) అర్ధసెంచరీ సాధించాడు. ఆసీస్ 'ఎ' తొలి ఇన్నింగ్స్‌లో 420, భారత్ 'ఎ' 194 పరుగులు చేయగా.. ఆసీస్ 'ఎ' రెండో ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు కుప్పకూలింది.

# బిజినెస్



## పసిడి ధరల్లో స్వల్ప పెరుగుదల! నేటి రేట్స్ ఇవే..




ఇంటర్నెట్ డెస్క్: దేశంలో నేడు బంగారం ధరల్లో మళ్లీ స్వల్ప పెరుగుదల నమోదైంది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, నేడు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,890కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,05,310కు పెరిగింది. ఇక కిలో వెండి ధర కూడా రూ.100 వేర పెరిగి రూ.1,43,100కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర రూ.43,890కు ఎగబాకింది .

## సోఫా విభాగంలోకి సెంచురీ మ్యాట్రెసెస్



స్లీపింగ్ సొల్యూషన్స్ సంస్థ సెంచురీ మ్యాట్రెసెస్.. సోఫా విభాగంలోకి ప్రవేశించింది. రూ.1.3 లక్షల కోట్ల విలువైన ఫర్నీచర్ మార్కెట్లో అవకాశాలు చేజిక్కించుకోవాలనే లక్ష్యంతో ఇందులోకి అడుగుపెట్టినట్లు సెంచురీ సోఫా ఈడీ ఉత్తమ్ మలానీ తెలిపారు. శుక్రవారం నాడిక్కడ సంస్థ బ్రాండ్ అంబాసిడర్ పీవీ సింధుతో కలిసి ఆరు కలెక్షన్స్‌తో కూడిన సోఫాలను ఆయన మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం మలానీ మాట్లాడుతూ.. మ్యాట్రెసెస్ వ్యాపార పరిమాణంతో పోల్చితే ఈ విభాగం దాదాపు ఐదు రెట్లు ఎక్కువగా ఉంటుందన్నారు. సోఫా విభాగంలో 10 శాతం మాత్రమే సంఘటిత రంగంలో ఉందని పేర్కొన్నారు. సోఫాల తయారీ కోసం హైదరాబాద్ సమీపంలో ఉన్న మ్యాట్రెసెస్ ప్లాంట్‌లోనే రూ.35 కోట్లతో యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత మరో రూ15 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు చెప్పారు.

## ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల్లో మారుతి సుజుకీ 8

మాతృసంస్థను కూడా అధిగమించి ముందుకు దేశంలోని అతి పెద్ద కార్ల తయారీదారు మారుతి సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల్లో టాప్ 10లోకి దూసుకుపోయింది. 5,760 కోట్ల డాలర్ల (రూ.5.11 లక్షల కోట్లు) మార్కెట్ విలువతో ప్రపంచంలో మార్కెట్ విలువపరంగా అత్యంత విలువైన కంపెనీల్లో 8వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ప్రపంచ స్థాయి ఆటో దిగ్గజాలైన ఫోర్డ్ మోటార్స్ (4,630 కోట్ల డాలర్లు), జనరల్ మోటార్స్ (5,710 కోట్ల డాలర్లు), ఫోక్స్‌వేగన్ ఏజీ (5,570 కోట్ల డాలర్లు) కంపెనీలను దాటిపోయింది. చివరికి జపాన్‌కు చెందిన మాతృసంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్‌ను (2,900 కోట్ల డాలర్లు) కూడా మారుతి సుజుకీ వెనక్కి నెట్టేసింది. %అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌కు మంచి స్పందన లభిస్తోంది. ఈ ఫెస్టివల్ ప్రారంభమైన తొలి రెండు రోజుల్లోనే 38 కోట్లకు పైగా కస్టమర్లు పోర్టల్‌ను సందర్శించటమే కాకుండా కొనుగోళ్లు చేపట్టినట్లు వెల్లడించింది. బజాజ్ ఫిన్‌సర్వ్ ఏఎంసీ నిర్వహణలోని ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ నిర్వహణలో ఉన్న ఆస్తులు (ఏయూఎం) గత నెల 31 నాటికి రూ.5,410.04 కోట్లకు చేరుకున్నాయి. ఫండ్ ప్రారంభించిన రెండేళ్ల కాలంలో ఈ మైలురాయిని అందుకోవటం విశేషం. పండగల సీజన్‌ను పురస్కరించుకుని ఎల్ అండ్ టీ ఫైనాన్స్.. ద్విచక్ర వాహనాల కోసం ఆకర్షణీయమైన రుణ పథకాలను తీసుకువచ్చింది. నో కాస్ట్ ఈఎంఐ, ప్రాంప్ట్ పేమెంట్ రిబేట్, ఈఎంఐ లైట్ ఫెస్టివ్ వంటి ఆఫర్లను అందిస్తోంది.

## హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు




హెరిటేజ్ ఫుడ్స్.. కార్పొరేట్ గవర్నెన్స్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) నెలకొల్పిన ప్రతిష్ఠాత్మకమైన గోల్డెన్ పీకాక్ అవార్డు గెలుచుకుంది. విభిన్న రంగాల్లో కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో సాధించిన అద్భుత ఫలితాలకు గాను హెరిటేజ్ ఫుడ్స్ ఈ అవార్డును దక్కించుకోగలిగినట్టు కంపెనీ తెలిపింది. చెక్కు చెదరని సమగ్రతతో కూడిన తమ వ్యాపార నిర్వహణకు గుర్తింపు ఈ అవార్డు అని కంపెనీ వైస్ చైర్‌పర్సన్, ఎండీ నారా భువనేశ్వరి అన్నారు. లండన్‌లో నవంబరు 4వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ కార్పొరేట్ గవర్నెన్స్ అండ్ సస్టెయినబులిటీ సదస్సులో ఈ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్‌కు బహూకరించనున్నారు.

## కుటుంబాల సంపద మరింత పైకి




న్యూఢిల్లీ: భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా కుటుంబాల సంపద పెరిగిపోతోంది. గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా ఇది 8.7 శాతం వృద్ధితో 315.9 లక్షల కోట్ల డాలర్లకు (సుమారు రూ.28,026 లక్షల కోట్లు) చేరింది. ఇందులో సగం వాటా అమెరికాదే. దాదాపు 60 దేశాల్లోని పెరుగుతున్న కుటుంబ సంపదలను పరిశీలించి అలియాంజ్ గ్లోబల్ అనే సంస్థ ఈ మేరకు ఒక నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం గత పదేళ్లలో పెరిగిన ప్రపంచ కుటుంబాల సంపదలో 47 శాతం అమెరికా నుంచి రాగా 20 శాతం చైనా నుంచి, 12 శాతం పశ్చిమ ఐరోపా దేశాల నుంచి సమకూరింది. భారత్‌లోనూ: మన దేశంలోనూ కుటుంబాల సంపద బాగానే పెరుగుతోంది. గత ఏడాది భారత్‌లోని కుటుంబాల సంపద గత ఎనిమిదేళ్లలో ఎన్నడూ లేనంతగా 14.5 శాతం పెరిగిందని అలియాంజ్ గ్లోబల్ వెల్త్ నివేదిక -2025 తెలిపింది. గత రెండు దశాబ్దాల్లో మన దేశ కుటుంబాల పెట్టుబడుల స్వరూపంలోనూ అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలోలా ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పొలాలు, నగ నట్రా కంటే బ్యాంక్ డిపాజిట్లు, షేర్లు, డిబెంచర్లు, పెన్షన్ ఫండ్లు, బీమా పాలసీల్లో మదుపు చేసేందుకు కుటుంబాలు ఇష్టపడుతున్నాయి. దీంతో గత 20 ఏళ్లలో భారత్‌లోని కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు ఐదు రెట్లు పెరిగాయి. మరే వర్ధమాన దేశంలోనూ కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు ఈ స్థాయిలో పెరగలేదని నివేదిక తెలిపింది. ఈ కాలంలో షేర్లు, డిబెంచర్ల ఆస్తులు 28.7 శాతం, బీమా-పెన్షన్ పథకాల ఆస్తులు 19.7 శాతం పెరిగాయి. అయితే ఇప్పటికే భారతీయ కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తుల్లో 54 శాతం వాటా బ్యాంక్ డిపాజిట్లదేనని ఆ నివేదిక పేర్కొంది.

ఇతర ప్రధానాంశాలు

2024లో 15.6 శాతం వృద్ధితో 2,818 డాలర్లకు చేరిన భారత కుటుంబాల సగటు నికర ఫైనాన్షియల్ ఆస్తులు

12.1 శాతం వృద్ధితో జీడీపీలో 41 శాతానికి చేరిన భారత కుటుంబాల అప్పులు

ద్రవ్యోల్బణాన్ని తీసివేస్తే గత ఏడాది 9.4 శాతం పెరిగిన భారత కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు

కొవిడ్ తర్వాత 40 శాతం పెరిగిన భారత కుటుంబాల కొనుగోలు శక్తి

మొత్తం కుటుంబ ఫైనాన్షియల్ ఆస్తుల పెట్టుబడుల్లో షేర్లు, డిబెంచర్ల వాటా 13 శాతం మాత్రమే

ప్రపంచ కుటుంబాల సంపదలో 60 శాతం.. 10 శాతం కుటుంబాల చేతుల్లో కేంద్రీకృతం

భారత్‌లోని 10 శాతం కుటుంబాల చేతిలో 65 శాతం కుటుంబ సంపద

గత 20 ఏళ్లలో 13 రెట్లు పెరిగిన భారతీయ కుటుంబాల ఫైనాన్షియల్ ఆస్తులు

## ఫార్మా సుంకాల షాక్ సెన్సెక్స్ 733 పాయింట్లు పతనం

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ వరుసగా ఆరో రోజూ నష్టపోయింది. తమ దేశంలోకి దిగుమతయ్యే బ్రాండెడ్ ఔషధాలపై వచ్చే నెల 1 నుంచి 100% సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో ఫార్మా రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తాయి. ట్రంప్ హెచ్1బీ వీసా ఫీజును కూడా భారీగా పెంచిన నేపథ్యంలో ఐటీ రంగ షేర్లలో వరుసగా ఐదో రోజూ అమ్మకాలు కొనసాగాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) నిరవధిక అమ్మకాలు మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచాయి. దాంతో ప్రామాణిక సూచీలు శుక్రవారం భారీ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ 733.22 పాయింట్లు పతనమై 80,426.46 వద్ద ముగిసింది. ఒక దశలో సూచీ 827.27 పాయింట్లు క్షీణించి 80,332.41 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 236.15 పాయింట్లు కోల్పోయి 24,654.70 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీకి మూడు వారాల కనిష్ఠ ముగింపు స్థాయిలివి. ఈ వారంలో గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,587.50 పాయింట్లు (3.16 శాతం) క్షీణించింది. నిఫ్టీ సైతం 768.9 పాయింట్లు (3%) పతనమైంది. ఈ ఆరు రోజుల్లో ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల



మార్కెట్ క్యాప్ రూ.16.34 లక్షల కోట్లు తగ్గి రూ.450.55 లక్షల కోట్లకు (5.08 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఐపీఓకు ఆర్వీ ఇంజనీరింగ్ హైదరాబాద్‌కు చెందిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్టెన్సీ సంస్థ ఆర్వీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.202.5 కోట్ల తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రమోటర్‌కు చెందిన 67.5 లక్షల షేర్లను ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించనుంది.

## మరణించిన వ్యక్తుల ఖాతాల సత్వర సెటిల్‌మెంట్




ముంబై: మరణించిన ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, వాటిలోని వస్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్‌మెంట్ ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సులభతరం చేసింది. దీనికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది. చనిపోయిన వ్యక్తి బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని నామినీకి, జాయింట్ ఖాతా అయితే సర్వైవర్‌కు చెల్లించాలిఒకవేళ ఖాతాదారు ఎవరినీ నామినీగా పేర్కొనక పోయినా, డిపాజిట్ మొత్తం నిర్ణీత మొత్తానికి లోబడి ఉంటే, బ్యాంకులు ఆ మొత్తాన్ని సులభతర పద్ధతిలో సెటిల్ చేయాలిసహకార బ్యాంకులైతే రూ.5 లక్షల లోపు, ఇతర బ్యాంకులైతే రూ.15 లక్షలను గరిష్ఠ పరిమితిగా పెట్టుకోవాలి. బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతించవచ్చు అయితే ఇందుకు వారసత్వం సర్టిఫికెట్లు లేదా చట్టబద్ధ వారసుడనే సర్టిఫికెట్లు తీసుకోవాలి చనిపోయిన ఖాతాదారుల నామినీలు, వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15 రోజుల్లోగా సెటిల్‌మెంట్ పూర్తి చేయాలి 15 రోజుల్లోగా క్లెయిమ్ సెటిల్ చేయలేకపోతే అందుకు కారణాలు ఏమిటో నామినీ, చట్టబద్ధ వారసులకు తెలియజేయాలిసహేతుక కారణం లేకుండా ఆలస్యం చేస్తే, ఖాతాలోని మిగులుపై బ్యాంక్ అమలు చేస్తున్న వడ్డీకి తోడు 4% వార్షిక వడ్డీ చెల్లించాలి. లాకర్‌లోని వస్తువుల అప్పగింతలో ఆలస్యమైతే రోజుకు రూ.500 చొప్పున జరిమానా చెల్లించాలి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006